క్లుప్తంగా

నేడు గుడివాడలో మంత్రి రోజా పర్యటన

గుడివాడరూరల్: ఈనెల 26న రాష్ట్ర మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఆర్కే రోజా గుడివాడలో పర్యటించనున్నారని ఎంపీపీ గద్దె పుష్పరాణి పేర్కొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం చేసేందుకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులతో ఎంపీపీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ బుధవారం మధ్యాహ్నం 3గంటలకు గుడివాడ పట్టణంలోని సత్యనారాయణపురంలోని ఘంటసాల గాండియర్ హాలులో సమావేశం జరుగుతుందని తెలిపారు. గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) అధ్యక్షతన నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమంపై సమీక్ష జరుగుతుంది. సమావేశంలో మంత్రి ఆర్కే రోజా ముఖ్య అతిథిగా పాల్గొంటారన్నారు. గుడివాడ మండలంలోని అధికారులు, ప్రజాప్రతినిధులు అందరూ తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు. ఈ సమావేశంలో మచిలీపట్నం పార్లమెంట్ సభ్యుడు వల్లభనేని బాలశౌరి, జిల్లాస్థాయి అధికారులు హాజరవుతారని, మండలస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలని ఆమె కోరారు. మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు మట్టా జాన్‌విక్టర్ మాట్లాడుతూ మండల వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఎమ్మెల్యే కొడాలి నాని అభిమానులు, ప్రజాప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో ఎంపీడీవో అనగాని వెంకటరమణ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ అట్లూరి వెంకటేశ్వరరావు, పంచాయతీరాజ్ డీఈ హరనాథ్‌బాబు, ఏఈ సూరిబాబు, ఈవోపీఆర్డీ దేవరపల్లి వెంకటేశ్వరరావు, మండలస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

యలకుర్రు డ్రెయిన్ బాగు చేయాలని వినతి

నెమ్మలూరు(పామర్రు): మండలంలోని యలకుర్రు డ్రెయిన్‌ను బాగుచేసి ముంపు సమస్యను పరిష్కరించాలని రైతులు కోరుతున్నారు. మంగళవారం వారు మాట్లాడుతూ నెమ్మలూరు గ్రామంలో సుమారు వెయ్యి ఎకరాల ఆయకట్టు సాగు భూమి ఉన్నదన్నారు. సుమారు 600 ఎకరాల్లో వరి నాట్లు వేశారు. ఈనేపథ్యంలో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు నాట్లు వేసిన పొలాలు నీటి మునిగాయి. స్థానికంగా ఉన్న మురుగు కాలువ యలకుర్రు డ్రెయిన్ పూడుకు పోవడం వలన మురుగునీరు దిగువకు ప్రవహించే అవకాశం లేకుండా పోయింది. దీంతో పొలాలు నీటిలోనానుతున్నాయని రైతులు వాపోతున్నారు. ఈ విషయమై సంబంధిత అధికారులు స్పందించి వెంటనే పొలాల్లో వర్షపు నీరు దిగువకు పోయే విధంగా తగు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

ఓటర్ల జాబితా సర్వే పరిశీలన



వెంట్రప్రగడ(పెదపారుపూడి): మండలంలోని వెంట్రప్రగడలో ఓటర్ల జాబితా సర్వేను జగనన్న సురక్ష మండల ప్రత్యేకాధికారి ఎంఎస్‌ఏ దివాకర్ మంగళవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఓటర్ల జాబితాను బీఎల్‌వోలు, పోలింగ్ కేంద్రాల సూపర్‌వైజర్లు ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలు అడిగి తెలుసుకుని నమోదు చేసుకుంటారని తెలిపారు. బీఎల్‌వో చాట్ల అజయ్‌కుమార్, సూపర్‌వైజర్ వెంకటాచారి, వీఆర్‌ఏలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు శిక్షణ

కూచిపూడి(మొవ్వ): మండలంలోని కూచిపూడిలో శ్రీ సిద్ధేంద్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం తెలుగు సబ్జెక్ట్‌పై కాంప్లెక్స్ స్థాయి శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ తరగతుల్లో మొవ్వ, పామర్రు, గూడూరు మండలాలకు చెందిన జిల్లా పరిషత్, మండల పరిషత్ పాఠశాలల్లో పనిచేసే 50 మందికి పైగా తెలుగు టీచర్లు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన నూతన విద్యా విధానానికి అనుగుణంగా చేపట్టాల్సిన విద్యా బోధనా విధానంపై రీసోర్స్ పర్సన్స్, నిడుమోలు జిల్లా పరిషత్ హైస్కూల్ తెలుగు ఉపాధ్యాయుడు ఏ.పోతురాజు వివరించారు. వ్యాయామ విద్యపై అవగాహన కల్పించారు. కాంప్లెక్స్ చైర్మన్ ఎస్‌ఎస్ సాయికుమార్, సీఆర్‌పీలు తాతా సమర్పణరావు, కంచర్ల ఆంజనేయులు, సీహెచ్ నాగ హిమజ పాల్గొన్నారు.

సుబ్బారాయుడికి అభిషేకాలు

ముదినేపల్లి రూరల్ : ప్రసిద్ధి చెందిన సింగరాయపాలెం – చేవూరుపాలెం సెంటర్లోని శ్రీసుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో స్వామివారికి మంగళవారం ప్రధాన అర్చకుడు తోలేటి వీరభద్రశర్మ ఆధ్వర్యంలో స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ శొంఠి నాగరాజు, సహాయ కమిషనర్ నేల సంధ్య పర్యవేక్షణ చేశారు.

లెప్రసీపై సర్వే

లక్ష్మీపురం(చల్లపల్లి): సరైన అవగాహనతో లెప్రసీ నిర్మూలన సాధ్యమని రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం జిల్లా ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ కుంభా రత్నగిరి అన్నారు. లెప్రసీ వ్యాధి నిర్మూలనకు ఎల్‌సీడీసీ సర్వే మంగళవారం లక్ష్మీపురం ఎస్టీ కాలనీలో నిర్వహించారు. కుష్ఠు వ్యాధి లక్షణాలను వివరించి, వ్యాధి నిర్మూలనకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ కేవీ పద్మావతి, డాక్టర్ కె.విజయరావు పాల్గొన్నారు.

వలంటీర్ల సేవలు భేష్



నా పేరు సీహెచ్ వెంకటరాజు (పెన్షనర్). స్వగ్రామం దండిగానపూడి. ఆరోగ్య సమస్యలతో హైదరాబాద్‌లో నా కుమారుడి ఇంట్లో ఉండి చికిత్స పొందుతున్నాను. పెన్షన్ ఇచ్చే సమయానికి గ్రామంలో అందుబాటులో లేను. మా వలంటీరు నూనె నందిని హైదరాబాద్‌లోని నా కుమారుని ఇంటికి వచ్చి పెన్షన్ అందజేసింది. గతంలో రోజుల తరబడి పంచాయతీ కార్యాలయం వద్ద పెన్షన్ కోసం ఎదురు చూడాల్సి వచ్చేది. అటువంటిది ఇప్పుడు మా దగ్గరకు వచ్చి పెన్షన్ ఇవ్వడం వీరి సేవకు నిదర్శనం.



నా పేరు తిమ్మిరి సరస్వతి (పెన్షనర్). మాది గుడివాడ, 16 వార్డు. గతంలో అనారోగ్యం పాలై శ్రీకాకుళం జిల్లా రాగోలు జెమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నా. మా వలంటీరు జె.దేవి నా పరిస్థితి గమనించి శ్రీకాకుళం ఆస్పత్రికి వచ్చి పెన్షన్ అందజేసింది. మందులు, ఇతర ఖర్చులకు ఇబ్బందులు పడుతున్న సమయంలో ఆ డబ్బు ఎంతగానో ఉపయోగపడింది. మా కుటుంబ సభ్యురాలిగా మా అవసరతలను గుర్తించింది. వలంటీరు సేవలు అభినందనీయం.

- పథకాలపై అవగాహన కల్పిస్తున్నారు..
- ఆస్పత్రిలో ఉంటే అక్కడికే వచ్చి పెన్షన్ పంపిణీ..
- ఆఫీసులకు వెళ్లకుండానే సేవలు

గుడివాడ టౌన్: వలంటీర్ల వ్యవస్థ లబ్ధిదారుల నుంచే కాక ప్రజల ప్రశంసలు సైతం అందుకుంటోంది. కేవలం తెల్ల రేషన్‌కార్డు ఉన్నవారికి బియ్యం, వృద్ధులు, వికలాంగులు తదితరులకు పింఛన్ ఇవ్వడానికే పరిమితమయ్యారనే వాదన సబబు కాదంటున్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధులుగా ఉంటూ నవరత్నాలలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజలకు వివరించి అవి అర్హులకు చేరే వరకు సహకరిస్తు వారిపై దుష్ప్రచారం తగదనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తం అవుతోంది.

వలంటీర్లకు వందనం

విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ ప్రశంసలు..

వలంటీర్లు చేస్తున్న సేవలు ఎంతగొప్పగా ఉన్నాయి అనడానికి ఇది ఒక నిదర్శనం. గుడివాడ పట్టణంలో ఐదుగురు వలంటీర్లు తమ సెక్టార్‌లోని 5 నుంచి 18 ఏళ్ల వరకు వయస్సు ఉన్న బడి ఈడు పిల్లలను బడికి పంపడంలో నూరు శాతం ఫలితాలు సాధించారు. దీనిని ఆన్‌లైన్‌లో గుర్తించిన విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరి ప్రవీణ్ ప్రకాష్ స్పందించారు. గుడివాడ సందర్శించారు. పిల్లలను ఎలా గుర్తించారు, ఎవరు ఎక్కడ చదువుతున్నారు. తదితర వివరాలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. ఇంతటి సేవలు చేస్తున్న వలంటీర్లను ప్రశంసించారు. 28వ వార్డుకు చెందిన యండ్రపు కల్పన వలంటీరు ఇంటికి వెళ్లి అభినందించారు. వలంటీర్ల సేవకు ఇది నిదర్శనమని స్థానికులు అంటున్నారు.



వలంటీరును అభినందిస్తున్న ప్రవీణ్ ప్రకాష్ ఐఏఎస్



నా పేరు మురాల వీర వెంకట పవిత్ర (గుడివాడ), నా కుమారుడు మోక్షిత్ రాజేష్, 5వ తరగతి చదువుతున్నాడు. ప్రభుత్వం పిల్లలను బడికి పంపే ప్రతి తల్లికి అమ్మ ఒడి పథకం కింద నగదు ఇస్తున్న విషయం నాకు తెలీదు. మా సెక్టార్ వలంటీరు మానికొండ మౌనిక మా ఇంటికి వచ్చి మీకు అమ్మ ఒడి పథకం వర్తిస్తుంది, దరఖాస్తు చేయమని చెప్పారు. ఎలా దరఖాస్తు చేయాలి, ఎవరికి చేయాలి అనే విషయం నాకు తెలియదు. మౌనిక అందుకు సంబంధించిన పనులన్నీ స్వయంగా పూర్తిచేసింది. నాకు అమ్మ ఒడి వచ్చేలా కృషి చేసింది. వలంటీరు సేవలు అలా ఉపయోగపడుతున్నాయి.

టీడీపీ సానుభూతిపరులతోనే సమస్య

- పనులు చేయని కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలి
- పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్



డ్రెయినేజీ అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్

పామర్రు(తోట్లవల్లూరు): టీడీపీ సానుభూతి పరులు ఇరిగేషన్ వర్కులు కావాలనే తీసుకుని రైతులను, ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టే విధంగా పనులు నిర్వహించకుండా తాత్సారం చేస్తున్నారని వీరిపై చర్యలు తీసుకోవాలని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ డ్రెయినేజీ శాఖ అధికారులను కోరారు. తోట్లవల్లూరు గ్రామంలోని ఏనుగుల కోడ్ డ్రెయిన్ పరీవాహక ప్రాంతాన్ని స్థానిక రైతులు, డ్రెయినేజీ అధికారులతో కలిసి ఎమ్మెల్యే మంగళవారం రాత్రి పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ డ్రెయిన్ పరిధిలో వేసవిలో తూడు, గుర్రపు డెక్క తొలగింపు పనులు నిర్వహించని కారణంగా నీరు దిగువకు ప్రవహించక పక్కనే ఉన్న పంట పొలాలలోకి చేరటంతో సుమారు 600 ఎకరాలు ముంపునకు గురైందన్నారు. డ్రెయిన్‌లో పూడిక తీత పనులకు గతంలోనే కాంట్రాక్టర్లు టెండర్ పాడుకున్నారని, కానీ ఇంత వరకు పనులు చేయకుండా తాత్సారం చేశారని తెలిపారు. ఈ కారణంగా నీటి ప్రవాహం నిలిచిపోయిందన్నారు. ఈ విషయమై చర్యలు తీసుకుని కాలువలో ఉన్న గుర్రపు డెక్క, తూడు, నాచు తదితరాలను తొలగించాలని అధికారులను ఎమ్మెల్యే కోరారు. డ్రెయినేజీ ఈఈ విజయలక్ష్మి సంబంధిత కాంట్రాక్టర్‌తో మాట్లాడారు. బుధవారం పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. సిబ్బంది కూడా పనులను పర్యవేక్షించి ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ జొన్నల రామ్మోహన్‌రెడ్డి, ఎంపీపీ ఈడ్పుగంటి రాజామణి, మండల పార్టీ అధ్యక్షుడు కళ్లం వెంకటేశ్వరరెడ్డి, నాయకులు మోర్ల రామచంద్రరరావు, కిలారపు శ్రీనివాసరావు, బీఎస్ కోటేశ్వరరావు , డ్రెయినేజీ శాఖ ఎస్‌ఈ ప్రసాదబాబు, డీఈఈ గణపతి పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కైలే పరామర్శ

పామర్రు(తోట్లవల్లూరు): బాధిత కుటుంబాలను అన్ని విధాలా అందుకుంటామని ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ అన్నారు. తోట్లవల్లూరు మండలంలో పలువురిని ఎమ్మెల్యే మంగళవారం రాత్రి పరామర్శించారు. గ్రామంలో వీరంకి శ్రీమన్నారాయణ (72) ఇటీవల మృతి చెందారు. ఆయన కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు. అనంతరం ఇటీవల ఆపరేషన్ చేయించుకున్న పార్టీ నేత నక్కా అంజయ్య భార్యను పరామర్శించారు. పార్టీనాయకులు రాజామణి, కళ్లం వెంకటేశ్వరరెడ్డి, మోర్ల రామచంద్రరరావు, కిలారపు శ్రీనివాసరావు, పీఎస్ కోటేశ్వరరావు, వీరంకి నాగరాజు కుటుంబ సభ్యులను పరామర్శించారు.

పుల్లవ డ్రెయిన్‌లో తూడు తొలగింపు

కై కలూరు: వర్షాల నేపథ్యంలో గోపవరం గ్రామం పుల్లవ డ్రెయిన్ వంతెన వద్ద ప్రొక్లెయిన్‌తో తూడు తొలగింపు పనులు మంగళవారం శరవేగంగా నిర్వహిస్తున్నారు. డ్రెయినేజీ శాఖ ఏఈఈ ఇందిరా మాట్లాడుతూ రూ.11 లక్షలతో పుల్లవ డ్రెయిన్ మరమ్మతులు చేయిస్తున్నామన్నారు. ఇప్పటికే డ్రోన్లతో తూడుపై కెమికల్ స్ప్రే చేయించామని చెప్పారు.

రేపు కిసాన్ సమ్మన్ నిధి విడుదల

కైకలూరు: ప్రధాని నరేంద్ర మోదీ ఈ నెల 27న రాజస్థాన్ రాష్ట్రం సికర్ నుంచి 14వ విడత కిసాన్ సమ్మన్ నిధిని విడుదల చేయనున్నారని ఏలూరు జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు కీర్తి వెంకటరామ్ ప్రసాద్ మంగళవారం చెప్పారు. సల్ఫర్ కోటెడ్ యూరియాను రైతులకు పీఎం పరిచయం చేస్తారని తెలిపారు.

సబ్సిడీపై వాహనం అందజేత

కైకలూరు: ఆక్వా రంగానికి ముఖ్యమంత్రి వైస్ జగన్ మోహన్‌రెడ్డి అగ్రస్థానం కల్పిస్తున్నారని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) అన్నారు. స్థానిక ఏఎంసీ కల్యాణ మండపం వద్ద ప్రధానమంత్రి మత్స్యసంపద యోజన (పీఎంఎంఎస్‌వై)లో సబ్సిడీతో వచ్చిన ఐస్ బాక్సు ద్విచక్రవాహనాన్ని గోపవరం గ్రామానికి చెందిన గడ్డెడా సురేష్‌కు మంగళవారం అందించారు. సీఎం జగన్ మోహన్‌రెడ్డి చేపట్టిన చర్యలు వల్ల దేశ స్థాయిలో ఆంధ్రప్రదేశ్ ఆక్వా ఉత్పత్తుల్లో అగ్రస్థానం పొందుతోందని చెప్పారు. ఈ నెల 28, 29, 30 తేదీల్లో విజయవాడలో నిర్వహించే సీఫుడ్ ఫెస్టివల్ పోస్టరును ఆయన విడుదల చేశారు. మత్స్యశాఖ ఏడీపీ షేక్ చాన్ బాషా మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీలకు 60 శాతం సబ్సిడీతో వాహనాలను అందిస్తున్నామని చెప్పారు. విజయవాడ ఏ కన్వెన్షన్ సెంటర్‌లో ఫిష్ ఆంధ్రా ఆధ్వర్యంలో సీఫుడ్ ఫెస్టివల్‌లో 40 మంది చెఫ్‌లు సీఫుడ్ ఐటమ్స్ చేస్తారన్నారు. వంటల పోటీలు జరుగుతాయన్నారు. ప్రజాప్రతినిధులు, మత్స్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

వర్షాలకు రోడ్లు జలమయం



గుడివాడ ప్రధాన రోడ్డుపై నిలిచిన వర్షం నీరు

పామర్రు: స్థానిక గ్రామంలోని గఫార్‌సెంటర్, అరండాల్‌పేట, శివాలయం రోడ్డు, పెద్ద మసీదు వద్ద, కోటిరెడ్డి పేటలోని పలు ప్రాంతాలు వర్షపు నీటితో నిండిపోయి చెరువులను తలపిస్తున్నాయి. పామర్రు నుంచి కొండిపర్రు వెళ్లే ప్రధాన రహదారి బాపూజీ పేట వద్ద వర్షపు నీటితో నిండిపోవడంతో రాకపోకలకు ఆయా గ్రామాల ప్రజలు అనేక ఇబ్బందులకు గురయ్యారు. అధిక వర్షం కారణంగా వర్షపు నీరు రోడ్లపైనే ఉంటున్నాయి. దీంతో రహదార్లు అన్నీ జలమయం అయ్యాయి.

మండవల్లి: ఉపరితల ఆవర్తనం, రుతుపవన ద్రోణుల ప్రభావంతో పలు గ్రామాల్లో ఎడతెరిపిలేకుండా వర్షం కురుస్తోంది. మంగళవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు వర్షం కురిసింది. మండవల్లిలోని పలు ప్రాంతాల్లో ప్రధాన రహదారులపై నీరు చేరడంతో ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడ్డారు. స్థానిక ఎస్సీ బాలికల హాస్టల్ రహదారి, బీసీ కాలనీలో వర్షం నీరు నిలిచింది. వరి నాట్లకు వర్షం ఉపయోగపడుతుందని భావిస్తున్నారు.

ముదినేపల్లి రూరల్: వీడని వర్షాలతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. మండలంలోని పలు గ్రామాల్లో అంతర్గత రహదారులన్నీ జలమయమయ్యాయి. ముదినేపల్లి సెంటర్లోని జాతీయ రహదారి పోలీసుస్టేషన్‌కు వెళ్లే రహదారి, గురజ రోడ్డు పూర్తిగా జలమయమయ్యాయి. విత్తనాలు నేరుగా వెదజల్లిన వరి పొలాల్లో నీరు నిలిచిపోయి రైతులు ఆందోళన చెందుతున్నారు.

గుడివాడ టౌన్: ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు లోతట్టు ప్రాంతాలు, ప్రధాన రహదారులు, అంతర్గత రోడ్లు జలమయమయ్యాయి. రాకపోకలకు ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. బంటుమిల్లి రోడ్, బస్టాండ్ రోడ్, 11వ వార్డు పాతమిల్లు రోడ్, సత్యన్నారాయణపురం, కొత్తపేట తదితర ప్రాంతాల్లో ఇళ్లలో సైతం నీరు ప్రవేశించాయి. ప్లాస్టిక్ క్యారీబ్యాగ్‌లు, గ్లాసులు మురుగు కాల్వలకు అడ్డుపడిపోవడంతో ఎక్కడి నీరు అక్కడ నిల్వ ఉంటోంది.

ఓటర్ల జాబితా పరిశీలనకు సహకరించాలి



నాయకులతో మాట్లాడుతున్న తహసీల్దార్ భరత్‌రెడ్డి

పామర్రు: ఓటర్ల జాబితా పరిశీలనకు అందరూ సహకరించాలని పామర్రు తహసీల్దార్ వీవీ భరత్ రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో అన్ని పార్టీల నాయకులతో సాధారణ ఎన్నికల ఓటరు జాబితా పరిశీలనపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం విజయవంతం చేయాలన్నారు. మరణించిన ఓటర్ల పేర్లు తప్ప మిగతా పేర్లను నేరుగా ఓటరు జాబితా నుంచి తొలగించే అవకాశం లేదని ఒక పద్ధతి ప్రకారం ఈ ప్రక్రియ చేయాలని అన్నారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియపై బీఎల్‌వోలకు అవగాహన కల్పించామని అన్నారు. రెండు కిలోమీటర్ల దూరానికి మించి ఉండే పోలింగ్ కేంద్రాల పరిధిలో అవసరమైతే అదనపు పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ప్రస్తుతం ఇంటింటి సర్వే జరుగుతోందని, ఈసర్వేలో 18 ఏళ్లు నిండిన వారిని ఓటర్లగా చేర్చుకునేందుకు ఫాం 6ను వినియోగించాలన్నారు. బీఎల్‌వోలు ఇంటింటి సర్వేలు నిర్వహించి ఓటర్ల లిస్టులో ప్రతి కుటుంబం వద్దకు వెళ్లి వివరాలను తెలుసుకుని సవరణలు ఉంటే సంబంధింత ఫాంతో ఆయా సభ్యుల సంతకాలు చేయించుకుని ఫాం లను ఇచ్చే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల డీటీ జగన్‌మోహన్‌రావు, ఎన్నికల సీనియర్ అసిస్టెంట్ రాము, పలు పార్టీల నాయకులు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా నటుడు కైకాల జయంతి



నటుడు సత్యన్నారాయణకు నివాళులర్పిస్తున్న నిర్వాహకులు

గుడివాడ టౌన్: సినీ నటుడు, మాజీ ఎంపీ కైకాల సత్యన్నారాయణ 88వ జయంతి మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక కైకాల సత్యన్నారాయణ కళామందిరంలో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ప్రభాకర నాట్య మండలి, కాపు సేవాసమితి, స్పందన ఆర్ట్స్, కృష్ణా కల్చరల్ అసోసియేషన్, చార్లీ చాప్లిన్ కామెడీ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు వక్తలు ప్రసంగించారు. గుడివాడ కళాశాల విద్యార్థిగా పట్టణ పరిసర ప్రాంతాల్లో అనేక వీధి నాటకాల్లో నటించి సినీరంగంలో స్థిరపడిన ఆయన తిరుగలేని నటుడుగా స్థానం సంపాదించారన్నారు. మచిలీపట్నం పార్లమెంట్ సభ్యుడిగా పనిచేసిన ఆయన అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమంలో ఆళ్ల చెన్నకేశవరావు, పొన్నూరి రామకృష్ణ, ఎస్.రాంబాబు, మట్టా రాజా, పీవీ సత్యన్నారాయణ, ఎంవీజీ ఆంజనేయులు, వంశీ, ఎస్.ప్రసాదు, ఏవీ రంగారావు, ఎం.సత్యన్నారాయణ, సీహెచ్ వెంకట రామారావు, కె. రమేష్, ఎంవీ శేఖర్, మాజీ కౌన్సిలర్ వీరిశెట్టి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

చైల్డ్ రైట్స్ కమిటీ సభ్యుల విచారణ



కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న కమిషన్ సభ్యులు, అధికారులు

నిభానుపూడి(పామర్రు): మండల పరిధి నిభానుపూడి గ్రామంలో అత్యాచారానికి గురై మృతి చెందిన బాలిక కుటుంబ సభ్యులను స్టేట్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ కమిటీ సభ్యులు మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా కమిషన్ మెంబర్సు బత్తుల పద్మావతి, జంగం రాజేంద్రలు మాట్లాడుతూ సంఘటనకు కారణమైన వారికి కఠిన శిక్షలు పడే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. బాలిక మరణం వెనుక ముగ్గురు కాదు 5గురు ఉన్నారని, వీరిలో ముగ్గురిని మాత్రమే అరెస్టు చేశారని, మిగిలిన ఇద్దరినీ అరెస్టు చేసి వారికి కూడా శిక్షపడేటట్లు చూడాలని మృతురాలి కుటుంబ సభ్యులు కోరుతున్నారని అన్నారు. ఈ విషయమై పోలీసులు స్పందించి చర్యలు తీసుకోవాలని కమిషన్ సభ్యులు కోరారు. ఇన్‌చార్జి డీసీపీవో జాన్‌సన్, డెప్యూటీ డీఈవో పద్మారాణి, ఎంఈవో పద్మ వాణి, సీడీపీవో భానుశ్రీ, సూపర్‌వైజర్ విజయకుమారి తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

ప్రజాసంక్షేమమే జగనన్న ధ్యేయం

ఎమ్మెల్యే డీఎన్నార్



కొరగుంటపాలెం సభలో సర్టిఫికెట్లు అందిస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్

ముదినేపల్లి రూరల్ : ప్రజాసంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగనన్న పాలన కొనసాగిస్తున్నట్టు ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) అన్నారు. ముదినేపల్లి మండలం కొరగుంటపాలెంలో జగనన్న సురక్ష గ్రామసభ మంగళవారం నిర్వహించారు. సభలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సభలో 600కు పైగా సర్టిఫికెట్లను అందజేశారు. గౌడ కార్పొరేషన్ చైర్మన్ మాదు శివరామకృష్ణ, ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, వైస్ ఎంపీపీ రాచూరి రాధా, కొరగుంటపాలెం, ఈడేపల్లి, అల్లూరు సర్పంచ్‌లు పేరే రామకృష్ణ, అబ్బిశెట్టి వెంకటేశ్వరరావు, శీలం రామకృష్ణ, సొసైటీ అధ్యక్షుడు అచ్యుత రాంబాబు, వైఎస్సార్‌సీపీ మండల శాఖ అధ్యక్షుడు మోట్రు ఏసుబాబు, నాయకులు కోమటి విష్ణువర్ధన్, బత్తుల వీర బాబు, పేతు రాజా, రంగిశెట్టి నరసింహారావు, గులిపల్లి శ్రీనివాసరావు, తహసీల్దార్ కే శ్రీనివాస్, ఎంపీడీఓ పి.మల్లీశ్వరి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

గుడివాడ టౌన్: పట్టణానికి చెందిన 33, 34 వార్డు సచివాలయాల జగనన్న సురక్ష కార్యక్రమం మంగళవారం కూడా కొనసాగింది. మున్సిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణ పాల్గొన్నారు. వివిధ రకాలకు చెందిన 989 ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. మాజీ కౌన్సిలర్ వీరిశెట్టి నరసింహారావు, వార్డు ఇన్‌చార్జ్‌లు సింగిరెడ్డి గగారిన్, నయనవరపు శేషుబాబు, లోయ రాజేష్, వెంపల అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

గుడివాడరూరల్: పౌర సేవలను ప్రజల వద్దకే చేరేలా రాష్ట్ర ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టిందని ఎంపీపీ గద్దే పుష్పరాణి పేర్కొన్నారు. శేరీగొల్వేపల్లి గ్రామంలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. 450 మందికి ఎంపీపీ, మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు మట్టా జాన్‌విక్టర్, తహసీల్దార్ కె.ఆంజనేయులు అందజేశారు. ఎంపీపీ మాట్లాడుతూ 11 రకాల సేవలను ప్రజలకు ఉచితంగా వారి ఇంటికి వెళ్లి మరీ అందిస్తున్నామన్నారు. మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు మట్టా జాన్‌విక్టర్, గ్రామ సర్పంచి కాటూరి లక్ష్మీభవానీ, ఎంపీడీవో వెంకటరమణ, మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ మేకల సత్యనారాయణ, ఈవోపీఆర్డీ దేవరపల్లి వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యుడు అంగడాల శ్రీరామాంజనేయులు, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు గద్దే వెంకటరామాంజనేయులు (రాము), సచివాలయ కమిటీ కన్వీనర్ అంగడాల శివకుమార్, పంచాయతీ కార్యదర్శి అనూల, వీఆర్వో రావు, సచివాలయ ఉద్యోగులు, రెవెన్యూ సిబ్బంది, వలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పమిడిముక్కల: జగనన్న సురక్ష క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ సుధాప్రవీణ్ ప్రజలకు సూచించారు. మండలంలోని ఐనంపూడి గ్రామంలో మంగళవారం జగనన్న సురక్ష క్యాంపు నిర్వహించారు. దరఖాస్తుదారులకు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు కొడమంచిలి మహేష్, గంజాల సీతారామయ్య, సర్పంచి యేనుగ బేబి, కార్యదర్శి విజయదుర్గ పాల్గొని లబ్ధిదారులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు.

మొవ్వర్రు(పెదపారుపూడి): జగనన్న సురక్ష ద్వారా పేదలకు ఎంతో మేలు జరుగుతుంది ఎంపీపీ గోగం సురేష్ అన్నారు. మండలంలోని మోపర్రు కళ్యాణ మండపంలో మంగళవారం జనసగ్న సురక్ష పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మోపర్రు సచివాలయ పరిధిలో సుమారు 250 మందికి వివిధ రకాల పత్రాలను అందజేయటం చాలా సంతోషంగా ఉందన్నారు. మండల ప్రత్యేకాధికారి ఎంఎస్‌ఏ దివాకర్, ఎంపీడీవో టీ సీతామహాలక్ష్మి, సర్పంచ్‌లు జూపల్లి రాజేశ్వరి, గోళ్ళ సోమేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి సాంబశివరావు, వైఎస్సార్ సీపీ నాయకులు జూపల్లి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

గుడివాడ టౌన్(నందివాడ): నందివాడ మండలం రుద్రపాక సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. 569 మంది లబ్ధిదారులకు ఎంపీపీ పెయ్యల ఆదాం ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. తహసీల్దార్ వి.భవన్నారాయణ, ఎంపీడీఓ కేవీ కోటేశ్వరరావు, సర్పంచ్ జంగం రాజు పాల్గొన్నారు.

పెదసనగల్లు(మొవ్వ): పెదసనగల్లు గ్రామ సచివాలయం వద్ద జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వం ఉచితంగా 755 మందికి ధ్రువీకరణ పత్రాలను,50 మందికి ఆధార్ సేవలను అందించారు. పెడసనగల్లు సర్పంచి కైతేపల్లి అన్నామణి, తహసీల్దార్ సీహెచ్ వీరాంజనేయప్రసాద్, ఎంపీడీవో జి.సుధాప్రవీణ్, ఉప సర్పంచ్ పామర్తి గోపాలకృష్ణ, ఈవోపీఆర్‌డీ సీతారామరాజు, భారతి, ఝాన్సీ పాల్గొన్నారు.

ఒక్క రోజులో 1,662 పత్రాలు

కైకలూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రజల గడపలకే ప్రభుత్వ సేవలు అందించడానికి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని రూపొందించారని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) అన్నారు. నియోజకవర్గంలో కై కలూరు-5 సచివాలయం, కలిదిండి మండలం కొండంగి గ్రామాల్లో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమాలకు హాజరయ్యారు. కైకలూరు ఏఎంసీ కల్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒక్క రోజుల్లో 1,662 ధ్రువ పత్రాలను మంజూరు చేసి రికార్డు నెలకొల్పారన్నారు. ఎంపీపీలు అడవి కృష్ణ, చందన ఉమామహేశ్వరరావు, జెడ్పీటీసీ సభ్యురాలు కుర్రేళ్ల బేబీ, వైఎస్సార్ సీపీ సేవాదళ్ ఏలూరు జిల్లా అధ్యక్షుడు బలే నాగరాజు, కై కలూరు ఏఎంసీ చైర్ పర్సన్ దండే పుష్పలత, సర్పంచ్‌లు దానం మేరీ నవరత్నకుమారి, తిరుమలశెట్టి జ్యోతి, వైస్ ఎంపీపీ మహమ్మద్ జహీర్, ఏఎంసీ వైస్ చైర్మన్లు కొండరాజు, పాము రవికుమార్, ఎంపీటీసీ సభ్యులు ఇమ్మానేని లక్ష్మణరావు, మూడెడ్ల శశికళ, సర్పంచ్‌ల సంఘం మండలాధ్యక్షుడు చెరుకువాడ బలరామరాజు, నాయకులు తోట మహేష్, దండే రవిప్రకాష్, తహసీల్దార్లు బి.మురళీకృష్ణ, వంశీ, ఎంపీడీఓ జి.రాంబాబు, పంచాయతీ కార్యదర్శి శివన్నారాయణ, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు , వివిధ గ్రామాల సర్పంచ్‌లు, పీఏసీఎస్ అధ్యక్షులు పాల్గొన్నారు.